

## ముగిసిన గోళ్ల ఝాన్సీ అంత్యక్రియలు

- నివాళులర్పించిన ప్రజాశక్తి సిజిఎం అచ్యుతరావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కమ్యూనిస్టు నాయకులు, ప్రజాశక్తి మాజీ జనరల్ మేనేజర్ గోళ్ల రాధాకృష్ణ మూర్తి (జిఆర్‌కె) సతీమణి గోళ్ల ఝాన్సీ (91) అంత్యక్రియలు గురువారం హైదరాబాద్‌లోని పంజాగుట్ట విద్యుత్ దహన వాటికలో ముగిశాయి. ఆమె గత మంగళవారం హైదరాబాద్‌లో కన్నుమూశారు. . ముందుగా హైదరాబాద్ సోమాజిగూడలోని ఝాన్సీ కుమారుడు భాస్కర్ ఇంటి వద్ద ఆమె భౌతికకాయానికి కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు. ఝాన్సీ భౌతిక దేహానికి ప్రజాశక్తి సిజిఎం అచ్యుతరావు, నవ తెలంగాణ సిజిఎం పి ప్రభాకర్, తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. సోమాజిగూడ నుంచి పంజాగుట్ట స్మశానవాటిక వరకు నిర్వహించిన అంతిమయాత్రలో అభ్యుదయవాదులు, కమ్యూనిస్టు సానుభూతిపరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి శనివారం వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. మొదటిరోజు పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారిని పవిత్ర మండపానికి తీసుకువచ్చి వైదిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సంపంగి ప్రాకారంలో స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ కారణంగా ఆలయంలో తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలను టిటిడి రద్దు చేసింది. పవిత్రోత్సవాల్లో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సూక్ష్మానికి మోక్షమెప్పుడో!

- రూ.1,200 కోట్ల పనులు నిలిపివేత
- 1.22 లక్షల ఎకరాల సాగు ప్రశ్నార్థకం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

గండికోట లిఫ్టు ఇరిగేషన్ సూక్ష్మసేద్య పథకం పడకేసింది. రూ.1200 కోట్లతో కూడిన సూక్ష్మసేద్యం పనులకు అంతరాయం ఏర్పడింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలో డ్రిప్ ఇరిగేషన్ పనులకు బిఆర్‌ఒ (బడ్జెట్ రిలీజ్ ఆర్డర్) లేదనే కారణంతో ఏడాది కిందట పనులను నిలిపివేశారు. పులివెందుల నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో చక్రాయపేట మినహా పులివెందుల, సింహాద్రిపురం, తొండూరు, లింగాల, వేముల, వేంపల్లి మండలాల పరిధిలో 1.22 లక్షల ఎకరాలకు ఆరు టిఎంసిల నీటి సరఫరా చేయడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం.



ఏడాది కిందట లింగాల, సింహాద్రిపురం మండలాల్లో ఏర్పాటు చేసిన సంపులు

2009లో నంది పైప్స్ సంస్థ రూ.1200 కోట్ల వ్యయంతో గండికోట రిజర్వాయర్ నుంచి ఏడు పంపుల ద్వారా 76 కిలోమీటర్ల పొడువు కలిగిన డిస్ట్రిబ్యూషన్ ప్రధాన కాలువకు నీటిని ఎత్తిపోసే డ్రిప్ ఇరిగేషన్ కాంట్రాక్టును దక్కించుకుంది. ఈ పనులను కాంట్రాక్టు సంస్థ మూడు బ్లాకులుగా విభజించింది. మొదటి బ్లాక్ కింద రూ.3,00 కోట్లు, రెండవ బ్లాక్ కింద రూ.300 కోట్లు, మూడవ బ్లాక్ కింద రూ.4,00 కోట్లతో కూడిన పనులను చేపట్టింది. ఇందులో 76 కిలోమీటర్ల మేర చేపట్టాల్సిన డిస్ట్రిబ్యూటరీ ఛానల్ ప్రధానమైంది.

రూ.30 కోట్లతో పనులను చేపట్టింది. 2014 సంవత్సరం నాటికి 55 కిలోమీటర్ల పరిధిలోని రూ.18 కోట్ల వ్యయంతో కూడిన డిస్ట్రిబ్యూటరీస్, 130 స్ట్రక్చర్ల పనులను పూర్తి చేసింది. 2009 నుంచి 2014 వరకు డిస్ట్రిబ్యూటరీ పనులకే పరిమితమైంది. 2021లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు సంస్థను మార్చింది. 2021 మార్చిలో తిరిగి టెండర్లు పిలిచింది. మేఘా ఇంజినీరింగ్ సంస్థ కాంట్రాక్టు పనులను దక్కించుకుంది. మిగిలిన 21 కిలోమీటర్ల డిస్ట్రిబ్యూటరీ పనులను ఎస్-ఎల్ఆర్ కాంట్రాక్టు సంస్థ రూ.30 కోట్లతో కూడిన పనులను చేపట్టింది. జికెఎల్ఐ పరిధిలో 370 సంపులు, పిబిసి కింద 400 సంపులు, సిబిఆర్ రిజర్వాయర్ కింద రూ.180 సంపులు నిర్మించాల్సి ఉంది. వీటికి రూ.మూడు కోట్ల విలువ కలిగిన 60 మెగావాట్ల విద్యుశ్చక్తి వినియోగంతో కూడిన 5.5 హెచ్‌పి నుంచి 7.5 హెచ్‌పి మోటార్లను ఏర్పాటు చేయాలి. ముగ్గురు సభ్యులతో కూడిన రైతుమిత్ర గ్రూపులకు ఈ మోటర్ల పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించనుంది. 2021 నుంచి డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్ల సహాయంతో మెట్టప్రాంతాల్లో బుడ్డశనగ, వేరుశనగ, హార్టికల్చర్ పంటల సాగును ప్రోత్సహించాలనేది లక్ష్యం. 2023 జూన్‌లో బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ లేకుండా పనులు చేపట్టరాదని ఆదేశించింది. 2022 డిసెంబర్ నాటికి 950 సంపులను పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటికి 80 సంపులను మాత్రమే పూర్తి చేసింది. సంపునకు 140 ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ సదుపాయాన్ని అందించనుంది. ఈలెక్కన మరో 870 సంపులను డిసెంబర్ నాటికి పూర్తి చేయడం అసాధ్యమేనని తెలుస్తోంది. ఇప్పటి వరకూ మొత్తం రూ.1200 కోట్లల్లో రూ. 35 కోట్లు ఖర్చు పెట్టారు. మూడు శాతం మేర పనులు పూర్తయ్యాయి.

## వికసిత ఆంధ్ర కోసం ప్రజాప్రతినిధులకు శిక్షణ

- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వికసిత ఆంధ్రలో భాగంగా ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సెప్టెంబర్ ఒకటి నుండి ఈ శిక్షణా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. 15వ తేది వరకు జరిగే ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఏలకు వికసిత ఆంధ్ర లక్ష్యాలపై అవగాహన కల్పించనున్నారు. అనంతరం మరింత క్షేత్ర స్థాయికి ఈ కార్యక్రమాన్ని తీసుకుపోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజా ప్రతినిధులతో పాటు, వివిధ స్థాయిల్లోని అధికారులు, అనధికారులకు కూడా ఈ శిక్షణ నిర్వహించనున్నారు. ఇదే సమయంలో బ్యాంకర్లు, పారిశ్రామిక వేత్తలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, విద్యావేత్తలతో కూడా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ఐదేళ్ల కాలంలో అన్ని రంగాల్లోనూ ఏటా 15 శాతం వృద్ధి సాధించేలా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని నిర్ణయించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రంగాల్లో వృద్ధితోపాటు జిల్లాలను బలోపేతం చేయడం, అభివృద్ధికి అవకాశాలు ఉన్న ప్రాంతాలను గుర్తించడంపై దృష్టి సారించాలని నిర్దేశించారు. అలాగే జిల్లా, మండల స్థాయిల్లో కూడా స్థూల వృద్ధిని సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు.


**వంద శాతం పేదరిక నిర్మూలన**

విజన్ 2047లో భాగంగా నాలుగు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఇటీవల జరిగిన వర్క్‌షాప్‌లో అధికారులు వివరించారు. ఒకవైపు సంక్షేమాన్ని విస్తృతం చేస్తూనే, మరోవైపు అభివృద్ధిని పరుగులు తీయించేందుకు తీసుకోవాల్సిన చర్యలను ఈ సమావేశంలో వివరించారు. ఇందులో భాగంగా వంద శాతం పేదరిక నిర్మూలన, సామాజిక భౌగోళిక అభివృద్ధి, వచ్చే పాతికేళ్లకు కావాల్సిన అభివృద్ధి కల్పన, జీవనంలో సరళీకృత విధానాల అమలుపై దృష్టి సారించాలని నిర్దేశించారు. సంక్షేమ, అభివృద్ధి రంగాలను సమాంతరం తీసుకువెళ్లడంద్వారా 2047 నాటికి హ్యాపీ ఆంధ్ర, హెల్తీ ఆంధ్రలను సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని ఈ సమావేశంలో సూచించారు.

## యుద్ధ ప్రాతిపదికన గేటు పునరుద్ధరణ పనులు

ప్రజాశక్తి- హోళగుంద (కర్నూలు జిల్లా)

యుద్ధ ప్రాతిపదికన తుంగభద్ర డ్యాం తాత్కాలిక 19వ గేటు మరమ్మతు పనులు జరుగుతున్నట్లు గురువారం బోర్డ్ అధికారులు తెలిపారు. నీటిపారుదల రంగ నిపుణులు కన్నయ్య నాయుడు, ఇతర నిపుణుల సూచనలతో గేటుకు సంబంధించిన పనులను జిందాల్, హిందుస్థాన్, నారాయణ సంస్థలు తయారు చేస్తున్నాయి. గేటును అమర్చడానికి ఐదు ప్లేట్లు అవసరం. గేటును అమరుస్తుండగా ప్రమాదవశాత్తు ఒకటి రెండు ప్లేట్లు డ్యామ్‌లోగానీ, నదిలోకిగానీ కొట్టుకుపోతే గేట్ పనులు ఆగకుండా ముందు జాగ్రత్త చర్యగా రెండు ప్లేట్లు అదనంగా తయారు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. క్రస్ట్ గేట్ పనుల్లో మూడు క్రేన్‌లు, జెసిబిలు, ఇంజనీర్లతోపాటు 50 మంది కార్మికులు పనుల్లో నిమగ్నమయ్యారు. 19వ గేటుకు ఒక్కో ప్లేటునూ అమరుస్తున్నారు. మూడు, నాలుగు రోజుల్లో తాత్కాలిక పనులు పూర్తి అవుతాయని బోర్డ్ అధికారులతో పాటు ఇంజనీర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు రోజుల నుండి ప్రతి రోజు లక్ష క్యూసెక్కులపైగా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. గురువారం 1,10,614 క్యూసెక్కుల నీటిని 33 గేట్ల ద్వారా దిగువకు వదిలారు. డ్యాం నీటి నిలువ సామర్థ్యం 105 టిఎంసిలకు కాగా, ప్రస్తుతం 77.21 టిఎంసిలు ఉన్నాయి. గేట్ కొట్టుకపోయిన తర్వాత నుంచి ఇప్పటి వరకు 35 టిఎంసిల వరకు తగ్గాయని అధికారులు తెలిపారు. మరో 20 టిఎంసిలు తగ్గితేగానీ తాత్కాలిక గేటును పూర్తి స్థాయిలో అమర్చలేమని చెప్పారు. కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యుద్ధ ప్రాతిపదికన 19వ గేట్ పనులు చేపట్టి సాగు తాగునీరు అందించేందుకు కృషి చేస్తామని తుంగభద్ర బోర్డు అధికారులు పేర్కొన్నారు.



క్రేన్ సహాయంతో గేటు వద్దకు ప్లేట్లను చేరుస్తున్న అధికారులు

# సామాజిక న్యాయమే లక్ష్యంగా పాలన

- షణ్ముఖ వ్యూహంతో ముందుకు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన అందిస్తుందని డిప్యూటీ సిఎం కె పవన్‌కల్యాణ్ అన్నారు. కాకినాడలో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్ అమలుతో పాటు రాష్ట్ర పునర్నిర్మాణానికి షణ్ముఖ వ్యూహంతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. 28 కేటగిరీల్లో ప్రజలకు సామాజిక పింఛన్లను అందిస్తున్నామన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మూడు కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి, సర్పంచుల వ్యవస్థకు గౌరవం తీసుకురావడం, నిధుల కొరత నుంచి బయటపడటంపై దృష్టి సారించామన్నారు. 34 ఏళ్లుగా స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల నిర్వహణకు మైనర్ పంచాయతీలకు ఇస్తున్న నిధులు.. రూ. వంద నుంచి రూ. పది వేలకు, మేజర్ పంచాయతీలకు రూ. 250 నుంచి రూ.25 వేలకు పెంచామని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సమర్థంగా వినియేగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకేసారి సభలు నిర్వహించి తీర్మానాలు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని, మాదక ద్రవ్యాలు, గంజాయి వినియోగం రాష్ట్రమంతటా పాకాయని విమర్శించారు. సోషల్ మీడియాలో మహిళలను, ఆడబిడ్డలను కించపరిచేలా అసభ్యంగా మాట్లాడే వారిపై నిఘా పెడతామన్నారు. జల్ జీవన్ మిషన్ నిధుల అవినీతికి పాల్పడినవారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, పంతం నానాజీ, కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, ఎస్‌పి విక్రాంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

## రష్యా నుంచి 2.8 బిలియన్ డాలర్ల చమురు దిగుమతి

**న్యూఢిల్లీ :** ప్రపంచంలోనే చమురు వినియోగంలో మూడో అతిపెద్ద దేశంగా ఉన్న భారత్.. ఈ ఏడాది జులైలో రష్యా నుంచి 2.8 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.2300 కోట్లు) విలువ చేసే చమురును దిగుమతి చేసుకుంది. రష్యా నుంచి అత్యధికంగా చమురు దిగుమతుల్లో చైనా అగ్రస్థానంలో ఉంది. దిగుమతి చేసుకున్న చమురుతో పెట్రోల్, డీజిల్‌ను రిఫైన్ చేస్తున్నారు. రష్యా చమురు ఎగుమతుల్లో చైనా 47 శాతం, భారత్ 37 శాతం, యూరోపియన్ యూనియన్ 7 శాతం, టర్కీ 6 శాతం చొప్పున వాటాలు కలిగి ఉన్నాయి.


**ఐబిసి, 2016 క్రింద విక్రయ నోటీసు**

**సాయి భాస్కర్ ఐరన్స్ లిమిటెడ్** (లిక్విడేషన్ లో)
లిక్విడేటర్స్ కార్యాలయం : 6-3-249/6, 402, 4వ అంతస్తు, "అల్కాజర్ ప్లాజా అండ్ టవర్స్", రోడ్డు నం.1, బంజారా హిల్స్, హైదరాబాద్-500034. ఇ మెయిల్ : cirp.sbil@gmail.com

**ఇ-వేలం**

దివాలా మరియు దివాలాకోడ్ 2016 మరియు ఇక్కడ దిగువ ఉన్న రెగ్యులేషన్స్ క్రింద సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, **మెసెర్స్.సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (లిక్విడేషన్ లో)** సిఐఎన్ - U27100TG2007PLC056809 ప్లాట్ నం.73, లేన్ నం.5, రోడ్డు నం.72, ప్రశాసన్ నగర్, ఆంధ్రాబ్యాంక్ వద్ద, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ తెలంగాణ-500086, ఇండియా వద్ద ఉన్న దీని నమోదిత కార్యాలయం యొక్క ఆస్తుల అమ్మకం కొరకు బిడ్లను గౌరవనీయమైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ II వైడ్ ఆర్డరు తేది 01 మార్చి, 2024 ద్వారా నియమించబడిన లిక్విడేటర్ ద్వారా ఆహ్వానించడమైనది.

**సంబంధిత వివరాలు :**

| | |
|---|---|
| రిజర్వు ధర : | ఎంపిక ఎ : **రూ.6.00 కోట్లు** (విజయవంతమైన బిడ్డర్ ద్వారా విడిగా వర్తించే పన్నులు మరియు సుంకాలు చెల్లించబడతాయి)<br>ఎంపిక బి : **రూ.6.00 కోట్లు** (విజయవంతమైన బిడ్డర్ ద్వారా విడిగా వర్తించే పన్నులు మరియు సుంకాలు చెల్లించబడతాయి)<br>రెండు ఎంపికల కొరకు వేలం "ఎక్కడ ఉందో అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" , "ఏదైతే ఆధారం ఉందో" మరియు "రిసోర్స్ లేకుండా ప్రాతిపదికన" వేలం నిర్వహించబడుతుంది మరియు కార్పొరేట్ రుణగ్రహీతకు విజయవంతమైన ఇ వేలంలో పాల్గొనేవారు బదిలీ తేదీ వరకు అన్ని వర్తించే బకాయి చెల్లింపుపై ఇ వేలం మొత్తం మరియు నగదు బదిలీ చేయవద్దు మరియు బ్యాంక్ బ్యాలెన్స్‌లు/డిపాజిట్లు/మార్జిన్ మనీ మరియు దానిపై వడ్డీ. రెండు ఎంపికల క్రింద, తదుపరి బిడ్ **రూ.0.10 కోట్లు (బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం)** మల్టిపుల్స్‌లో ఉంటుంది. |
| ఆస్తుల పద్ధతి విక్రయించ దానిక ఉద్దేశించ బడింది | **ఎంపిక ఎ :** ఐబిబిఐ (లిక్విడేషన్ ప్రక్రియ) నిబంధనలు, 2016 యొక్క 32ఎ మరియు 33(1)తో చదవుతూ రెగ్యులేషన్ 32(ఇ) ప్రకారం గోయింగ్ కన్సర్న్ ప్రాతిపదికన కంపెనీ అమ్మకం.<br>**ఎంపిక బి :** ఐబిబిఐ (లిక్విడేషన్ ప్రక్రియ) నిబంధనలు, 2016 యొక్క 32ఎ మరియు 33(1)తో చదవుతూ రెగ్యులేషన్ 32(ఎఫ్) ప్రకారం కార్పొరేట్ డెబ్టార్‌గా గోయింగ్ కన్సర్న్ వ్యాపారాల అమ్మకం. |
| ఇఎమ్‌డి | ఎంపిక ఎ కొరకు : ఇఎమ్‌డి రూ.0.60 కోట్లు 9 సెప్టెంబరు, 2024 లోగా సమర్పించాలి.<br>ఎంపిక బి కొరకు : ఇఎమ్‌డి రూ.0.60 కోట్లు 9 సెప్టెంబరు, 2024 లోగా సమర్పించాలి.<br>(ప్రతి విడతకు సా.5.00 గం. వరకు) (**ప్రతి ఎంపికకు విడిగా**) |
| వేలం తేది మరియు సమయం: | **బుధవారం 11 సెప్టెంబరు, 2024, మ.12.00 గం. నుండి 2.00 గం. వరకు.**<br>5 నిమిషముల అపరిమిత పొడిగింపుతో. అనగా.. ఇ-వేలం ముగింపు సమయం చివరి 5 నిమిషాలలోపు వేలం ముగిసే ముందు వేలం వేస్తే ప్రతిసారీ 5 నిమిషాలు పొడిగించబడుతుంది. |

**రెండు ఎంపికల కొరకు షరతులు :**

1. ఈ-వేలం ప్లాట్ ఫారమ్ www.auctionbazaar.com (ఒక్కొక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో) వద్ద దిగువసంతకందారు ద్వారా విక్రయం జరుగుతుంది.
2. ఇ-వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు పూర్తి ఇ వేలం ప్రాసెస్ డాక్యుమెంట్ www.auctionbazaar.com వద్ద అందుబాటులో ఉంది లేదా www.saibhaskarironslimited.in లేదా లిక్విడేటర్ ఇ మెయిల్‌కు cirp.sbil@gmail.com, ఫోన్ :9959223615 పంపడం ద్వారా కూడా పొందవచ్చు లేదా శ్రీ. ఎస్ ఉపేంద్ర రెడ్డికి ఇ మెయిల్ : csupendrareddys@gmail.com, ఫోన్ : 7799278523 దీని ద్వారా కూడా పొందవచ్చు.
3. ఇ వేలం వివరాలు మరియు పాల్గొనేందుకు, సంప్రదించాల్సిన వ్యక్తి : **శ్రీ. రామచంద్రరావు, ఫోన్ నం.8 8 8 6 6 6 7 111, ఇ మెయిల్ :** contact@auctionbazaar.com
4. ఆసక్తిగల బిడ్డరుదారుల ద్వారా వడ్డీ వ్యక్తీకరణ (ఇఓఐ) సమర్పణ కొరకు చివరి తేది ఐఎస్‌టి : 30.08.2024, సా.5.00 గం.
5. తనిఖీ తేది మరియు సమయం : 16 అగస్టు, 2024 నుండి 30 అగస్టు 2024 వరకు పని వేళల్లో.
6. అర్హత గల బిడ్డరుదారుల ద్వారా మాత్రమే ఇఎమ్‌డి చెల్లింపు మరియు ఇతర ఫారముల కొరకు చివరి తేది మరియు సమయం : ఐఎస్‌టి : 09.09.2024, సా.5.00 గం.
7. ఆసక్తిగల బిడ్డరుదారుల పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లను సందర్శించి ఒక బిడ్ సమర్పించవలసిందిగా అభ్యర్థించబడ్డారు.
8. లిక్విడేటర్‌కు ఏదైనా నిబంధనలను ఆమోదించడానికి లేదా రద్దు చేయడానికి లేదా పొడిగించడానికి లేదా మరియు ఇ-వేలం యొక్క షరతులు సవరించడానికి హక్కు ఉంది.
9. ఈ ఇ-వేలం నోటీసుకు డాక్యుమెంట్ ప్రక్రియ లేదా ఇ వేలం నోటీసులో ఏదైనా అనుబంధం / స్పష్టీకరణలు మరియు సవరణల సంబంధించిన పత్రం కార్పొరేట్ రుణగ్రహీత వెబ్‌సైట్ (www.saibhaskarironslimited.in) లో అప్‌లోడ్ చేయబడుతుంది. పబ్లిక్ ప్రకటన లేదా పేపర్ ప్రచురణ లేదా ఏదైనా లేదా ఇతర మోడ్ చేయబడుతుంది.

సం/-
డా. కొండపల్లి వెంకట్ శ్రీనివాస్
రిజి.నం. IBBI/IPA-001/IP-P00520/2017-18/10945
లిక్విడేటర్, సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్
ఇ మెయిల్ : cirp.sbil@gmail.com

ప్రదేశం : హైదరాబాద్
తేది : 16.08.2024


# క్లినికల్ ట్రయల్స్ లేకుండానే ఔషధాలు

- విదేశీ కంపెనీలకు అనుమతులిస్తున్న డిసిజిఐ
- ప్రమాదంలో ప్రజారోగ్యం
- స్వదేశీ పరిశ్రమకూ దెబ్బ



**న్యూఢిల్లీ :** విదేశీ ఔషధ కంపెనీలకు మోడీ సర్కార్ దాసోహం వహిస్తోంది. ఎలాంటి ప్రయోగాలు లేకుండానే కేంద్రం అడ్డగోలుగా ఔషధాలకు అనుమతులు జారీ చేస్తోంది. స్థానిక క్లినికల్ ట్రయల్స్ లేకుండా అడిగిందే తడవుగా అవకాశాలు కల్పిస్తోంది. కొన్ని రకాల మందులకు దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లోనే ఇక్కడ విడుదల చేయడానికి ఫార్మా కంపెనీలకు డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డిసిజిఐ) అనుమతులు ఇస్తుంది. దీన్ని భారత ఆర్థిక, వ్యాపార విశ్లేషణల సంస్థ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ (జిటిఆర్ఐ) గుర్తించి తీవ్రంగా వ్యతిరేకించినట్లు ఫైనాన్సియల్ ఎక్స్‌ప్రెస్ ఓ కథనంలో తెలిపింది. ఇలాంటి ఔషదాలు రోగులపై చెడు ప్రభావాలను చూపడంతో పాటుగా దేశీయ ఫార్మా పరిశ్రమను దెబ్బతీయనుందని జిటిఆర్ఐ ఆందోళన వ్యక్తం చేసింది.

'భారత ప్రత్యేకమైన జన్యు వైవిధ్యాన్ని పట్టించుకోకుండా ఇచ్చిన అనుమతులు ఊహించని స్థాయిలో రోగుల భద్రత, ఆరోగ్యంపై ప్రభావం చూపనున్నాయి. దేశీయ కంపెనీలకు బహుళజాతి సంస్థల నుండి పోటీ పెరగనుంది. ఇది స్థానిక ఫార్మా కంపెనీలు, కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్స్ (క్రాస్) వృద్ధికి విఘాతం కల్పించనుంది.' అని జిటిఆర్ఐ పేర్కొంది.

జిటిఆర్ఐ ప్రకారం.. విభిన్న జనాభా కలిగిన అమెరికా, యూరప్ ప్రజల జన్యు నిర్మాణంతో పోల్చితే భారతీయులు భిన్నంగా ఉంటారు. ఈ క్రమంలో కొత్త మందులు భారతీయ రోగులకు సురక్షితంగా, ప్రభావవితంగా ఉన్నాయని నిర్ధారించడానికి స్థానిక పరిశోధనలు (క్లినికల్ ట్రయల్స్) చాలా అవసరం. అరుదైన వ్యాధులకు సంబంధించిన మందులు, జన్యు, కణ చికిత్సలు, మహమ్మారి సంబంధిత చికిత్సలు సహా ఐదు రకాల కొత్త ఔషధాలకు స్థానిక క్లినికల్ ట్రయల్స్ నుంచి డిసిజిఐ మినహాయింపు ఇచ్చింది. ఈ మందులు చాలా వేగంగా అభివృద్ధి చేయబడటంతో పాటుగా ప్రయోగంలోకి తీసుకొచ్చారు.

"కొన్ని ఔషధ కంపెనీలు విదేశాల్లో ఆమోదం పొందుతాయి. కానీ పేటెంట్ రక్షణ, ఏదైనా తప్పు జరిగితే పరిహారం గురించి ఆందోళనలు నెలకొన్న ప్రాంతాల్లో ఈ ఔషధాలను అక్కడ విక్రయించకూడదని కంపెనీలు భావిస్తాయి. ఈ క్రమంలో భారత్ లాంటి బలహీనమైన నిబంధనలు ఉన్న దేశాలపై ఆయా కంపెనీలు దృష్టి పెడతాయి. ఇటువంటి అనేక మందులు తీవ్రమైన, కొన్నిసార్లు ప్రమాదకరమైన ఫలితాలకు దారితీయవచ్చు. వీటితో మనం జాగ్రత్తగా ఉండాలి" అని జిటిఆర్ఐ ఆందోళన వ్యక్తం చేసింది. "కొన్ని కొత్త ఔషధాల కోసం మూడవ దశ ట్రయల్స్ అవసరం లేనప్పటికీ, ఉత్పత్తిని ప్రారంభించిన తర్వాత జరిగే దశ 4 అధ్యయనాలను కంపెనీలు తప్పక నిర్వహించాల్సి ఉంటుంది" అని ఆర్గనైజేషన్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ప్రొడ్యూసర్స్ ఆఫ్ ఇండియా (ఒపిపిఐ) డైరెక్టర్ జనరల్ అనిల్ మాతయి పేర్కొన్నారు.

"క్లినికల్ ట్రయల్స్ సంఖ్యను తగ్గించడం ద్వారా 250 పైగా దేశీయ ఫార్మా కంపెనీలు, కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్స్ (క్రాస్)పై ప్రభావం పడనుంది. భారతదేశంలో క్లినికల్ ట్రయల్స్ అమెరికాలో కంటే ఖరీదైనవని బహుళ జాతి కంపెనీలు వాధిస్తున్నాయి. ట్రయల్స్ సమయంలో ఏదైనా తప్పు జరిగితే వారు పరిహారం చెల్లించే అంశంలోనూ తప్పించుకుంటారు.' అని జిటిఆర్ఐ పేర్కొంది.


**VSF PROJECTS LIMITED**

**Regd Off:** Sy No. Anakalapaturu Village, Chillakur Mandal, Tirupathi, Nellore, AP - 524412

**CIN : L05005AP1992PLC014326**

**Extract of un Audited Financial Results for the Quarter Ended 30.06.2024**

(₹ in lakhs)

| S. No. | Particulars | Quarter Ended 30.06.2024 Unaudited | Quarter Ended 31.03.2024 Audited | Quarter Ended 30.06.2023 Unaudited | Year Ended 31.03.2024 Audited |
|---|---|---|---|---|---|
| 1. | Total income | 0.00 | 25.56 | 0.00 | 25.26 |
| 2. | Net Profit (before Tax, Exceptional and/or Extraordinary items) | (15.73) | 33.04 | (22.94) | (15.37) |
| 3. | Net Profit before tax (after Exceptional and/or Extraordinary items) | (15.73) | 3,583.04 | (22.94) | 3,534.63 |
| 4. | Exceptional Item | - | 3,550.00 | - | 3,550.00 |
| 5. | Net Profit after tax (after Exceptional and/or Extraordinary items) | (14.77) | 3,583.68 | (22.14) | 3,534.52 |
| 6. | Total Comprehensive Income [Comprising Profit after tax and Other Comprehensive Income (after tax)] | (14.77) | 3,583.68 | (22.14) | 3,534.52 |
| 7. | Paid up Equity Share Capital ( Rs.10/- Per Equity Share) | 1,150.93 | 657.67 | 657.67 | 657.67 |
| 8. | Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year ended) | - | - | - | 4,362.20 |
| 9. | Earnings Per Share (of Rs.10/- each) (Not Annualised): | | | | |
| | a) Basic | (0.02) | 54.49 | (0.34) | 53.74 |
| | b) Diluted | (0.02) | 54.49 | (0.34) | 53.74 |

The above Financial results as recommended by the Audit Committee were considered and approved by the Board of Directors at their meeting held on 14th August 2024.

**Note :**

The above is an extract of the detailed format of Quarterly Financial Results field with the Stock Exchange under Regulations 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on www.bseindia.com.

**By and on behalf of the Board**
for VSF Projects Limited

Sd/-
**B N Murthy**
**Managing Director**
(DIN: 00073068)

**Place: Hyderabad**
**Date: 14-08-2024**




## శ్రీవారి సేవలో హీరో మహేష్ కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీవారిని సూపర్ స్టార్ మహేష్ బాబు కుటుంబసభ్యులు దర్శించుకున్నారు. మహేష్‌బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్, కుమారుడు గౌతమ్, కూతురు సితార గురువారం ఉదయం స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వారికి రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. ఆ తరువాత స్వామివారి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. బుధవారం అలిపిరి నడకమార్గాన వీరు తిరుమలకు చేరుకున్నారు.